జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 6 | మే | 2026 ◆ పేజీలు : 5

# అవ్వకు మంత్రి భరోసా:

## నీ భూ సమస్య నా బాధ్యత...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలంలోని మంగళగూడెంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో హృదయాన్ని తాకే దృశ్యం కనిపించింది. గోళ్లపాడు గ్రామానికి చెందిన 104 ఏళ్ల వృద్ధురాలు వెలుతురు భద్రమ్మ, తన చేతిలో కర్రతో వచ్చి భూ సమస్యను మంత్రి ముందు వినిపించారు. వైట్ దుస్తుల్లో ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆమె వద్దకు వాలి, పత్రాలు పరిశీలిస్తూ సమస్యను శ్రద్ధగా విన్నారు. అవ్వ... నేనున్నాను. నీ భూ సమస్యను తప్పకుండా పరిష్కరిస్తాను అని భరోసా ఇస్తూ, వెంటనే సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



- ఫీల్డ్ స్థాయిలో సమన్వయం, అప్రమత్తతతో పనిచేయాలి
- త్రాగునీటి సమస్యలపై తక్షణ స్పందన అవసరం
- డ్రింకింగ్ వాటర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

# వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమన్వయం ఉండాలని, ఫీల్డ్ స్థాయిలో అవసరమైన సమన్వయం చేసి సిబ్బం ది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పీక్ సమ్మర్ సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా ఫీల్డ్‌లోనే ఉండి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించాలని, ఎంపీడీఓలు, ఎంపీఓలు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్లు నిర్వహించాలని ఆదేశించారు.ప్రజాసేవలో స్పందన అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. త్రాగునీటి సమస్యలు కేవలం ఆర్డబ్ల్యూఎస్ శాఖకు మాత్రమే సంబంధించినవి కావని, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు కూడా బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో మే నెలలో త్రాగునీటి సమస్యలు తలెత్తే అవకాశముండటంతో ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.పైప్‌లైన్ లీకేజీలు, నష్టాలను వెంటనే పరిష్కరించాలని, ఏ సమస్య వచ్చినా

మిగతా 2 లో...

# వ్యవసాయ,ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

- పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



**సత్తుపల్లి మే05(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన–ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి పట్టణంలో స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టుపరిశ్రమలశాఖలఆధ్వర్యంలో ఉద్యాన సాగు పంటల గురించి సత్తుపల్లి నియోజకవర్గస్థాయి రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలతో కలిసి రైతులకు పలు సూచనలు సలహాలు తెలియజేసారు. ఆయిల్ ఫామ్ పంటలు

మిగతా 2 లో...

# బక్రీద్ పండుగను మత సామరస్యంతో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలి

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బక్రీద్ (ఈద్–ఉల్–అధా) పండుగను పురస్కరించుకొని శాంతియుతంగా జరుపుకునేందుకు ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు,ఖురేసి ప్రతినిధులతో పోలీస్ యంత్రాంగం సమన్వయ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గోవధ చేయవద్దని, కేవలం అనుమతించబడిన జంతువులను మాత్రమే, నిబంధనలకు లోబడి బలి ఇవ్వాలని సూచించారు.అక్రమ పశువుల రవాణాను అరికట్టడానికి అంతర్–రాష్ట్ర

మిగతా 2 లో...

## అక్రమ ఇసుక రవాణా

- సరిహద్దు ప్రాంతాలలో యదేచ్ఛగా సాగుతున్న వైనం
- మూడు లారీలు సిజ్ చేసిన వేంసూరు ఎ స్సై కవిత



**వేంసూర్ మే 5 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆ రాష్ట్ర ప్రజలకు ఇచ్చే ఉచిత ఇసుకను ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం కడప గ్రామానికి చెందిన పాటిబండ్ల పార్ధసారది చౌదరి అనే వ్యక్తి దారి మళ్ళించి, తనకు ఉన్న 3 లారీల ద్వారా అట్టి ఉచిత ఇసుకను కొవ్వూరు గోదావరి నది ఇసుక ర్యాంప్ నుండి తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో సరిహద్దు మండలాలైన సత్తుపల్లి మరియు వేంసూర్ గ్రామాలకు తీసుకొని వచ్చి తెలంగాణ రాష్ట్ర మైనింగ్ చట్టాలకు వ్యతిరేకంగా ఆర్గనైజడ్ పద్ధతిలో మధ్యవర్తులను పెట్టుకుని అక్రమ ఇసుక దందా చేస్తూ , తెలంగాణ ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున నష్టం కలిగిస్తుండడంతో, ఇతని పలుమార్లు పట్టుకొని ఇప్పటివరకు ఎనిమిది కేసులు నమోదు చేయడం జరిగినది. అయినా ఇతను పద్ధతి మార్చుకోకుండా తేది 30.03.2026 న తన యొక్క AP 16 TJ 4888 లారీలో కొవ్వూరు గోదావరి నది ఇసుక ర్యాంప్ యందు ఇసుకను లోడ్ చేసుకొని అక్రమంగా తన లారీ డ్రైవరు అయిన ఈదర విష్ణు వర్ధన్ ద్వారా, కల్లూరుగూడెం గ్రామం యందు ఉన్న తన మధ్యవర్తి ద్వారా, కల్లూరు గూడెం పంపి అక్కడ ఇసుకను అమ్ముతుండగా, వేంసూర్ ఎస్ఐ కవిత, తన సిబ్బంది లారీ డ్రైవర్ను ఇసుక లారీ తో సహా పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది. విచారణలో పాటిబండ్ల పార్ధసారథి, అతని మధ్యవర్తి ఆముదాల మధు ప్రమేయము బయటపడడంతో వారిపై చీటింగ్, ఆర్గనైజేడ్ క్రైమ్ క్రింద కేసు నమోదు చేయ నైనది. ఆరోజు నుండి నిందితుడు పాటిబండ్ల పార్ధసారది చౌదరి r/o కడప, రెడ్డిగూడెం మండలం తప్పించుకొని తిరుగు చుండగా.. కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఆదేశాల మేరకు హైదరాబాదు రామోజీ పిల్మ్ సిటీ దగ్గరలో పార్ధసారది చౌదరిని, కల్లూరుగూడెం వద్ద ఆముదాల మధుని అరెస్టు చేసి సత్తుపల్లి కోర్టు నందు హహజరు పర్చనైనది.

## వ్యవసాయ,ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన



(మొదటి పేజీ తరువాయి...)

మరియు ఆధునిక సాగు పంటల గురించి అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం లో వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి, ఎడి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్లు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, ఉద్యానవన శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల ఏఓ లు, ఏఇఓ లు, సత్తుపల్లి నియోజకవర్గ రైతు సోదరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

వెంటనే తెలియజేయాలని సూచించారు. రోడ్డు పనుల సమయంలో పైప్‌లైన్ దెబ్బతిన్నట్లయితే సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా ఖర్చు భరింపజేయాలని తెలిపారు.మండలాల వారీగా త్రాగునీటి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, మొదట మిషన్ భగీరథ నీరు ప్రజలకు చేరేలా చూడాలని, తదుపరి స్థానిక వనరులను వినియోగించాలని, అవసరమైతే బోర్వెల్ ఏర్పాటు చేయాలని, చివరిగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని దశలవారీ చర్యలు సూచించారు.ఎత్తైన గ్రామాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటినీ సరఫరా చేయాలని, సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని తెలిపారు.త్రాగునీటి సమస్యలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన త్రాగునీటి నిధులను జెడ్పీ సీఈఓ సమన్వయంతో అవసరమైన చోట వినియోగించాలని సూచించారు. సరఫరా లేని ఇళ్లను గుర్తించి క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.వేసవి కాలంలో వీధి జంతువులు, చిన్న పక్షులు కూడా నీటి కొరతను ఎదుర్కొంటా యని,గ్రామాలు,మున్సిపాలిటీలలో స్థానిక సంస్థలు చిన్న, చిన్న నీటి గుంతలు (వాటర్ పిట్స్) ఏర్పాటు చేసి వాటికి తగినంత నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఒఆర్ఎస్ ప్యాకెట్లను పోలీస్ ఎస్‌హెచ్‌ఓలు,ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్‌స్ట్రోక్ బాధితుల వివరాలను సేకరించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తగిన ఓఆర్ఎస్ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.లేబర్ శాఖతో సమన్వయం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కోచింగ్ సెంటర్లు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు బయట నిద్రించకుండా అవగాహన కల్పించాలని, మార్కెట్లు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రజా ప్రదేశాల్లో త్రాగునీరు, ఒఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, డిపిఓ రాంబాబు, సిపిఓ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు,మిషన్ భగీరథ ఎస్ఈ,ఈఈ,ఎస్ఈ పి.హెచ్.,గ్రౌండ్ వాటర్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు,ఏపిడిలు,ఎంపీడీఓలుఎంపీఓలు,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రాయల పుట్టినరోజు వేడుకలు





**నేలకొండపల్లి, మే 5 ప్రజాజ్యోతి :** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు పుట్టినరోజు వేడుకల్ని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం నేలకొండపల్లిలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో నాయకులు కేకు, మిఠాయిలు పంచారు. రాయల నాయకత్వంలో కాంగ్రెస్ మరింత వృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నూతన గోదాములు నిర్మిస్తూ సంస్థను పటిష్ట పరుస్తున్నారని నాయకులు కొనియాడారు. ప్రజానేత రాయల నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. వేడుకల్లో భాగంగా స్థానిక మహిళలు నృత్యం చేస్తూ సంబురాల్లో పాల్గొన్నారు. రాయల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, రేగురీ వాసవి, జెర్రిపోతుల సత్యనారాయణ, రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు, గొలుసు పవన్, కడియాల నరేష్,సోమ నబోయిన సాయి నవీన్ గట్టిగొండ్ల విజయ్, పసుపులేటి ఉపేందర్, వివిధ గ్రామ సర్పంచులు, వార్డు మెంబర్లు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను మత సామరస్యంతో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

చెక్ పస్టుల వద్ద 24 గంటల నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. పశువులను తరలించేటప్పుడు సరైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండటం తప్పనిసరి అని అన్నారు. ప్రార్థనా స్థలాలు, మసీదుల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు, నిరంతర నిఘా ఉంచనున్నట్లు తెలిపారు.సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వార్తలు, వదంతులు ప్రజలు నమ్మవద్దని,అలాంటి సమాచారాన్ని వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బలి ఇచ్చిన తర్వాత జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా,మున్సిపల్ అధికారుల సహకారంతో తొలగించే చర్యలు తీసుకోవాలని మత పెద్దలను కోరారు. ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు, కమాండ్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 కు సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు.జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు.సమావేశంలో ఏసీపీ రమణమూర్తి, మహేష్, సిఐ కరుణాకర్, మోహన్ బాబు,బాలకృష్ణ, ఎస్సై మౌలానా పాల్గొన్నారు.

## సొసైటీ అధ్యక్షుడు గా బాలాజీ బాధ్యతల స్వీకరణ



**నేలకొండపల్లి, మే 5 ప్రజా జ్యోతి :** మండలం లోని చెరువు మాదారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా ధీరావత్ బాలాజీ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..రైతులకు సేవ చేసేందుకు మరో అవకాశం ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు. సొసైటీ పరిధి లోని రైతులకు అన్ని వేళలో అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగాపురం తండా సర్పంచ్ ధీరావత్ అశోక రాణి, చెరువు మాదారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి తదితరులు ఘనంగా సన్మానించారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నెలవారి తనిఖీల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు.అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు,ఎన్నికల

# సెప్టిక్ షాక్‌తో కిడ్నీ సమస్య

- యశోద వైద్యుల అత్యాధునిక చికిత్సతో ప్రాణాపాయం నుంచి బయటపడిన రోగి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
సెప్టిక్ షాక్‌తో మల్టీ ఆర్గన్ డిస్‌ఫంక్షన్, ఆక్యుట్ కిడ్నీ ఇంజరీతో బాధపడుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన 51 ఏళ్ల మహిళకు యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్‌లో విజయవంతంగా చికిత్స అందించారు. కమ్యూనిటీ-అక్వైర్డ్ న్యూమోనియా (సి ఏ పి) కారణంగా పరిస్థితి విషమించి,శ్వాస ఇబ్బంది, కాళ్ల వాపు, మూత్ర విసర్జన తగ్గడం వంటి లక్షణాలతో రోగి అత్యవసరంగా ఆసుపత్రిలో చేరారు.డా. చెతన్ వీరమనేని నేతృత్వంలోని నెఫ్రాలజీ,పుల్మనాలజీ,కార్డియాలజీ,జనరల్ మెడిసిన్ విభాగాల సమన్వయంతో రోగికి సమగ్ర చికిత్స అందించారు. అధునాతన డయాలిసిస్ విధానాలు అయిన సి ఆర్ ఆర్ టి (ఆక్సిరీస్ )ఫిల్టర్ తో అనంతరం ఎస్‌ఎల్ఈడి సెషన్లు నిర్వహించి, శరీరంలో చేరిన విషతుల్యాలను తొలగించారు. న్యూమోనియా, ప్లూరల్ ఎఫ్యూషన్‌కు ప్రత్యేక యాంటీబయోటిక్స్, శ్వాస సహాయక చికిత్స అందించగా,హృదయ పనితీరును స్థిరపరచడానికి అవసరమైన చికిత్సలు కూడా చేశారు.సమయానికి చేపట్టిన చికిత్స, మల్టీ-డిసిప్లినరీ వైద్య బృందం సమన్వయం,ఆధునిక సాంకేతిక సదుపాయాల వల్ల రోగి ఆరోగ్యం మెరుగై ఎటువంటి క్లిష్టతలు లేకుండా డిశ్చార్జ్ అయ్యారు.ఇలాంటి క్లిష్టమైన సెప్సిస్ కేసుల్లో త్వరితగతిన చికిత్స అందించడం ప్రాణాలను కాపాడడంలో కీలకమని వైద్యులు తెలిపారు. యశోద ఆసుపత్రిలో ఉన్న అత్యాధునిక ఐసీయూ సదుపాయాలు, హై-ఎండ్ డయాలిసిస్ యంత్రాలు,అనుభవజ్ఞులైన వైద్యుల బృందం అత్యాధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యుల బృందం అందుబాటులో ఉండటం వల్లే ఇలాంటి క్లిష్టమైన కేసులకు విజయవంతంగా చికిత్స చేయగలుగుతున్నామని ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ చిదుర తెలిపారు. సంక్లిష్ట కిడ్నీ వ్యాధులకు సురక్షితమైన వైద్యం అందించడంలో తమ ఆసుపత్రి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని స్పష్టం చేశారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్ అధ్యక్షతన సంబురాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో కేరళలో యు డి ఎఫ్ కూటమి విజయం సాధించిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు.ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేరళలో యు డి ఎఫ్ కూటమి గెలుపు కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు,, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లు ప్రచారం నిర్వహించి యు డి ఎఫ్ కూటమి విజయం కొరకు పనిచేసిన అందరికి ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ, ఏ ఐ సి సి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, ఏ ఐ సి సి అగ్ర నేత సోనియా గాంధీ లకు, కేరళ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్,జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మూడు ముంతల గంగరాజు యాదవ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు కొట్టే రాజశేఖర్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,ముళ్ళపాటి సీతారాములు,కిలారి వెంకటరమణ , నగర కాంగ్రెస్ నాయకులు సత్యాల వెంకటేశ్వర్లు,పంది రాజు గౌడ్,తలారి నాగభూషణం తదితర నాయకులు పాల్గొన్నారు.

# హిందూ ఐక్యతకు ప్రతీక హిందూ సమ్మేళనం

- బోనకల్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం
- హిందువులు కలిసికట్టుగా ముందుకు సాగాలి
- డా, జి. వీరభద్రం గురువు





**బోనకల్, మే 5 (ప్రజా జ్యోతి):** బోనకల్ గ్రామంలో హిందూ ఐక్యతకు ప్రతీకగా హిందూ సమ్మేళనం సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హిందువులు హాజరై, గ్రామంలో భక్తి వాతావరణాన్ని సృష్టించారు.సమ్మేళనంలో పాల్గొన్న భక్తులు హిందూ ధర్మం, సంస్కృతి పరిరక్షణపై ఉత్సాహంగా ప్రసంగించి, ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా కొనసాగి, హాజరైన ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించింది.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ జీ. వీరభద్రం గురువు హిందూ సమాజం ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణ, యువత బాధ్యతలపై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. హిందువులు కలిసికట్టుగా ముందుకు సాగితే సమాజంలో మరింత బలం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ముఖ్య వక్తగా పాల్గొన్న ఫణిభట్ల రాజేశ్వర శాస్త్రి రామాయణం మహాభారతంలోని మహత్తర సందేశాలను విశదీకరిస్తూ, ధర్మం, న్యాయం, కర్తవ్యబోధపై సమగ్రంగా వివరించారు. ఆయన ప్రసంగం శ్రోతలను ఆలోచింపజేసి ఆధ్యాత్మిక చైతన్యాన్ని రేకెత్తించింది.మహిళ వక్తగా పాల్గొన్న వాణి మహిళల మాతృశక్తి, సమాజ నిర్మాణంలో వారి పాత్ర, సంస్కృతి పరిరక్షణలో మహిళల ప్రాధాన్యతపై హృద్యంగా వివరించారు. ఆమె ప్రసంగం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సభకు శాస్త్రి, బోనకల్ ఉప సర్పంచ్ బానోతు కొండ సభాధ్యక్షులుగా వ్యవహరించి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ సమాజం ఐక్యంగా ఉండి సంస్కృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు అల్పాహార విందును ఏర్పాటు చేయడం విశేషం. గ్రామ ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ హిందూ సమ్మేళనం బోనకల్ గ్రామంలో ఐక్యత, భక్తి, సంస్కృతి పట్ల నిబద్ధతను మరోసారి చాటిచెప్పింది.

# దేవాలయ షాపుల బహిరంగ వేలం

- కె వేణుగోపాలచార్యులు.



**కారేపల్లి, మే 5, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి పంచాయతీ పరిధిలో గల కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో గల దుకాణాల సముదాయానికి సంబంధించి మే 8 తేదీ శుక్రవారం నాడు ఆలయ ప్రాంగణంలో సంవత్సరం పాటు షాపుల నిర్వహణకై బహిరంగ వేలం నిర్వహించబడుతుందని దేవాదాయ శాఖ ఈవో కె.వేణుగోపాలచార్యులు,ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్ష పట్టాభి రామారావు లు అన్నారు. కోట మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో మంగళవారం వారు మాట్లాడుతూకోటమైసమ్మ అమ్మవారి దేవస్థానము, ఉసిరికాయలపల్లి గ్రామం, సింగరేణి మండలం, షాపుల లీజు ఒక సంవత్సరమునకు 01-05-2026తేదీ 30-04-2027వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు దీనికి సంబంధించి ఈనెల మే 8 మధ్యాహ్నం 2-00 లకు బహిరంగ వేలంపాట దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించబడును. ఆసక్తిగలవారు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు.ఈ బహిరంగ వేలం దేవాదాయ ధర్మదాయ శాఖ చట్టం 30/87 ప్రకారం కమిషనర్, దేవాదాయ శాఖ, హైద్రాబాద్ ఆమోదపు ఉత్తర్వులు లోబడి నిర్వహిస్తారన్నారు.ఈ వేలంపాటలో పాల్గొనువారు ముందుగా డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. షాపు నెం.1,2,3,4,5,6 మరియు 7 షాపులను నెల కిరాయికి బహిరంగ వేలం పాట ద్వారా ఇస్తారన్నారు. పై షాపులకు లైసెన్స్ కాలపరిమిది 12 నెలలు మాత్రమే. ఉంటుందని తెలిపారు.షాపు కిరాయి 12 నెలలకు అయ్యే మొత్తం సొమ్ములో డిపాజిట్ నగదు పోను మిగిలిన నగదు వేలంపాట ముగిసిన వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలయును. లేనియెడల పాట రద్దుపరిచి హెచ్చు పాటాదారుడు అప్పటివరకు కట్టిన పైకం దేవస్థానం నిధులకు జమకట్టి తిరిగి వేలంపాట నిర్వహిస్తామన్నారు. హెచ్చు పాట దారులు తమ సొంత ఖర్చులతో రూ॥100/- నాన్ జ్యూడిషియల్ స్టాంప్ పేపర్ పై లీజ్ డీడ్ అగ్రిమెంట్ వ్రాసి రిజిస్ట్రేషన్ చేయవలెను. ఇద్దరు సాక్షి సంతకములు విధిగా చేయవలెనని అన్నారు. పాట పాడదలుచుకున్నవారు దేవాదాయ శాఖ నియమనిబంధనలకు లోబడి పాడుకోవాలని, పాటలో పాల్గొనే వారు ఏదైనా ప్రభుత్వం వారు మంజూరు చేసిన గుర్తింపు ధ్రువీకరణ కార్డును వెంట తీసుకొని రావాలని వారు పేర్కొన్నారు.

# ఎంపీటీసీ దారెల్లి ప్రభుదానంకు నివాళి అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**చింతకాని మే5ప్రజాజ్యోతి ప్రతినిధి :**మాజీ ఎంపీటీసీ దారెల్లి ప్రభుదానంకు నివాళి అర్పించిన బిఆర్ఎస్ నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంకెన రమేష్. వంకాయలపాటి లక్ష్మయ్య.మాజీ ఎంపీపీ పోనుగోటి రత్నాకర్ తిమ్మినేనిపాలెం గ్రామసర్పంచ్ కొమ్ము ప్రభు.తిమ్మినేనిపాలెం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు షేక్ మదర్ తిరుమలాపురం ఉపసర్పంచ్ గోగులనరసింహారావు.సామినేని జమలయ్య.బండియాకోబ్ నాయకులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్తో రెండు గొర్రెలు మృతి



**నేలకొండపల్లి, మే 5 ప్రజా జ్యోతి:**విద్యుత్ షాక్తో రెండు గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి నసర్ల వెంకటేష్ మంగళవారం మేతకు తీసుకెళ్లాడు. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడిక్కడే మృతి చెందాయి. తృటిలో గొర్రెల కాపరి ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. మృతి చెందిన గొర్రెల ను సర్పంచ్ దండా రంగయ్య సందర్శించారు. బాధిత రైతు ను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

# మొక్కజొన్న రైతులకు తీపికపురు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం

**చింతకాని మే5 ప్రజాజ్యోతి ప్రతినిధి :**రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న ఎక్కువగా పండించిన జిల్లా కావడంతో రాష్ట్ర ప్రభుత్వం సీసీ ద్వారా కొనుగోలుచేస్తున్నది తెలిసినవిషయమే,అయితే కొనుగోలు చేసినపంటని మార్కెట్ కి తరలించడానికి లారీల కొరతఉన్నందున వ్యవసాయశాఖ వారి ఉత్తర్వుల ప్రకారం, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలమేరకు ట్రాక్టర్లతో కాటవేసిన బస్తాలను మార్కెట్ కు తరలించుటకు అవకాశం ఇచ్చారు కనుక రైతులు అధైర్యం పడకుండా మీ పంటను ట్రాక్టర్ల ద్వారా మార్కెట్ కి తరలించగలరు,తదుపరి నాగులవంచ సొసైటీకి వెళ్లి రిజిస్ట్రేషన్ చేపించుకోవాలి అదేవిధంగా ట్రాక్టర్ నెంబర్లు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా ఉండవలెను అని సోసైటీ సిఇఒ శ్రీనివాసరావు తెలియపరిచారు, అందులోభాగంగా ఈరోజు మన చిన్నమండవ గ్రామంలో ఇద్దరు రైతులు కాశీమాల ప్రకాశం,మొగిలి కృష్ణ అను వారు వారి పంటను ట్రాక్టర్లద్వారా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కి తరలించుటకు వారికీ సహాయాసహకారాలు అందించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ మరియు ఈకార్యక్రమంలో వార్డ్ నెంబర్లు రామారావు, కిరణ్ కుమార్ అనిల్ కుమార్,సతీష్ తదితరులు పాల్గొన్నరు



# విద్యుత్ సరఫరా లేక చీకట్లో చొప్పకట్లపాలెం గ్రామం

- విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం వీడేలా చర్యలు తీసుకోవాలి
- ప్రజలు అగ్రహిస్తే లైన్ ఇన్స్పెక్టర్ , లైన్ మేన్ నిర్లక్ష్యపు సమాధానం
- విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం వీడాలి
- ప్రజలకు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలి
- చొప్పకట్లపాలెం ఉప సర్పంచ్ పల్లా కొండల రావు డిమాండ్



**బోనకల్, మే 5 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరా లేక చీకట్లో చొప్పకట్లపాలెం గ్రామం ఉంది. ఆదివారం నుండి గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పసిపిల్లలు, వృద్దులు, మూగ జీవాలు అలమటించిపోతున్నారు. ఉక్కపోతతో గ్రామస్తులు విలవిలలాడుతున్నారు. ఆదివారం ఉదయం రావినూతల సబ్ స్టేషన్ లో కొత్త ట్రాన్స్ ఫార్మర్ బిగిస్తున్నామని ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ సరఫరా నిలిపేశారు. ఆదివారం సాయంత్రం వరకు కరెంట్ ఇవ్వకపోవడంతో మండలవాసులు మండుటెండలో ఫ్యాన్లు తిరగక నరకయాతన చూస్తూ ఇబ్బందులు పడ్డారు. చిన్నపిల్లలయితే నిద్రాహారాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం సాయంత్రం తీవ్రంగా గాలి దుమారం అకాల వర్షం రావడంతో రాత్రి పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ విద్యుత్ సరఫరా అంతరాయంతో దోమల బెడద నుంచి గ్రామస్తులు నిద్రాహారాలు లేక నరకయాతన చూశారు. అయితే సోమవారం ఉదయం మండలంలో మిగతా గ్రామాలకు విద్యుత్ సరఫరా జరిగినా ముష్టికుంట్ల ఫీడర్ పరిధిలోని ముష్టికుంట్ల,చొప్పకట్లపాలెం,చిరునోముల గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ అధికారులు, సిబ్బంది ఫోన్ లు స్విచ్చాఫ్ చేయడం లేదా స్పందించకపోవడంతో ఏం జరుగుతుందో ఎవరికీ అంతుబట్టని పరిస్థితి నెలకొంది. బాధ్యతాయుతంగా ప్రజలకు సమాధానం చెప్పాల్సిన విద్యుత్ అధికారులు ఫోన్లు చేసినా స్పందించకపోవడంతో ఆ గ్రామస్తులు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం రాత్రి వరకు సిబ్బంది ఫీల్డ్ లోనే తిరుగుతున్నామని చెబుతున్నారు. సోమవారం రాత్రి ఒక గంటపాటు మాత్రమే నామమాత్రంగా విద్యుత్ సరఫరా ఇవ్వగలిగారు. ఆ తర్వాత మళ్లీ యధావిధిగా గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. స్థానిక విద్యుత్ అధికారులుతో పాటు ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్ తిరిగినా ఫలితం లేదని చొప్పకట్లపాలెం ఉప సర్పంచ్ పల్లా కొండలరావు తెలిపారు. ఖమ్మం జిల్లాలో 5 రీస్టోరేషన్ టీమ్ లు ఏర్పాటు చేశామని , ఐటీఐ నిపుణులతో కూడిన ఈ టీమ్ వర్షం వచ్చినా విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా చూస్తుందని అధికారులు ఆర్భాటంగా ప్రకటించినా ఆచరణలో ఫలితం సున్నా అనడానికి చొప్పకట్లపాలెం గ్రామంలో మూడు రోజులు అంధకారంలో ఉండడమే నిదర్శనం అన్నారు. **విద్యుత్ శాఖ ఏ.ఇ తోకల మనోహర్ మాట్లాడుతూ..** తాము ఫీల్డ్ లోనే తిరుగుతున్నామని సమస్య అంతుబట్టడం లేదని అంటున్నారే తప్ప సరఫరా జరగడం లేదన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం, తరచూ ఫీల్డ్ విజిట్ చేయడం లేదని చొప్పకట్లపాలెంలో విద్యుత్ సిబ్బంది తీవ్రంగా అలక్ష్యం ప్రదర్శిస్తున్నారన్నారు. చొప్పకట్లపాలెం గ్రామంలో ప్రజలు ఆగ్రహిస్తే లైన్ ఇన్స్పెక్టర్ సీతయ్య, లైన్మెన్ జమీర్ లు చాలా నిర్లక్ష్యంగా, బెదిరింపు ధోరణితో సమాధానం చెప్పడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రీస్టోరేషన్ సిబ్బందికి గ్రామాల్లో లైన్ లు, ట్రాన్స్ ఫార్మర్ లు చూపగలిగే స్థితిలో కూడా సిబ్బంది అవగాహన కలిగిలేకపోవడం వారి విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని అర్థం చేసుకోవచ్చు. ఇక ముందైనా సిబ్బంది నిర్లక్ష్యం వీడేలా, ప్రజలకు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, చొప్పకట్లపాలెం ప్రజలు కోరుతున్నారు.సిబ్బందికి అవగాహన లేనప్పుడు స్థానిక ప్రయివేట్ హెల్పర్స్ సహకారం తీసుకోవాలని ఉప సర్పంచ్ కొండలరావు అధికారులకు సూచించారు.

## రాష్ట్ర నేతలకు ఘన సన్మానం హార్దిక శుభాకాంక్షలు

- ఖమ్మం జిల్లా కమిటీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** టీడీపీ తెలంగాణ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులుగా ఎన్నికైన అరవింద్ కుమార్ గౌడ్,బక్కని నర్సింహులు ని ఖమ్మం జిల్లా పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,జిల్లా కమిటీ సభ్యులు తెలుగుదేశంపార్టీ ఎన్టీఆర్ భవన్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం రామనాథం మాట్లాడుతూ పార్టీకి వీర అభిమానిగా బాబు ఆదేశాల మేరకు పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ జిల్లా నేతలకు దిశ నిర్దేశించి పార్టీకి లోబడి నమ్మకంతో పని చేసినందుకు చంద్రబాబు అభినందించి మరల మరోసారి అరవింద్ కుమార్ గౌడ్,బక్కని నర్సింహులు కు పదవులు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండబాల కర్ణాకర్, కాపా కృష్ణ మోహన్, చెరుకూరి చలపతి,సామ భూపాల్ రెడ్డి,దుర్గా ప్రసాద్,గడిపుడి వెంకటేశ్వరరావు,నల్లమోతు సత్యనారాయణ, అశ్విని కుమార్, తదితరులు ఉన్నారు.

## నష్టపోయిన రైతున్నలను ఆదుకోవాలి

- కూలిపోయిన ఇళ్ళకు రైతన్నలకు నష్టపరిహారం ఇవ్వాలి
- తహసిల్దార్ బాబ్జి ప్రసాద్ కు వినతిపత్రం అందజేసిన చిన్నమండవ సర్పంచ్ పర్చ రామచంద్రరావు





**చింతకాని మే5ప్రజాజ్యోతి ప్రతినిధి:** మండలం చిన్నమండవ గ్రామంలో గత రెండు రోజుల క్రితం ఆకాల వర్షం గాలి దుమారానికి గ్రామంలోని తీవ్రం నష్టం జరిగిందని ,తహసిల్దార్ బాబ్జి ప్రసాదుకు చిన్నమండవ సర్పంచ్ పర్చ రామచంద్ర రావు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలోని రైతులు పం డించి తీవ్రం గా నష్టపోయారని అన్నారు పెంకుటిల్లులు గేదెల షెడ్లు రేకుల షెడ్లు కూడా పూర్తిగా ద్వసం అయ్యాయని గ్రామంలో విపత్తు కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ సర్పంచ్ తెలియజేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలోగంటేల స్వామిదాసు,జొన్నలగడ్డ పుల్లారావు,తుపాకుల సైదులు, రాచకొండ అంజ య్య,గుండ్ల రాంబాబు పాల్గొన్నారు.

## ఘనంగా కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు జన్మదిన వేడుకలు



**కల్లూరు, మే 05 : ప్రజా జ్యోతి**16వ వార్డు రెబల్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు జన్మదిన వేడుకలు కల్లూరు మెయిన్ సెంటర్ రింగులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైస్ చైర్మన్ సేలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, యాస శ్రీకాంత్, దామల దయాకర్ రావు, కృష్ణారెడ్డి, రవి, శీలం కృష్ణారెడ్డి, నరసింహారావు, రాములు, గురవయ్య, బైర్ల కాంతారావు తదితరులు పాల్గొని కౌన్సిలర్ రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆశాలకు 18000 ఫిక్స్డ వేతనం ప్రకటించాలి

- రెండు నెలల పారితోషికం వెంటనే చెల్లించాలి
- నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఆశాలు
- జీతాలు రాక అప్పుల పాలవుతున్న ఆశాలు
- ఆశాల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం
- సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు, మండల కన్వీనర్ గుగులోతు నరేష్ డిమాండ్

**బోనకల్, మే 5(ప్రజా జ్యోతి ):**ఆశా వర్కర్లకు మార్చి , ఏప్రిల్ రెండు నెలల పారితోషకాలు రాలేదు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బోయినపల్లి వీరబాబు, సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్ డిమాండ్ చేశారు. సిఐటియు బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఆశా వర్కర్లు నల్ల బ్యాడ్జీలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వీరబాబు, నరేష్ లు మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్స్డ వేతనం ప్రకటించాలని, రెండు నెలల నుండి పారితోషకాలు రాక ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులు గురవుతున్నారని, ఎండాకాలంలో అవసరాలు ఎక్కువగా ఉంటాయని, వీటి అవసరాల కోసం ఆశా వర్కర్లు అప్పులు చేయాల్సి వస్తుందని విమర్శించారు. ఈఎంఐలు కట్టలేక ఆశాలు అల్లాడుతున్నారన్నారు. ఆశ వర్కర్లు ఆర్థికే ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకొని వెంటనే రెండు నెలల పారితోషకాలు చెల్లించాలని, ప్రతి నెల ఒకటో తేదీన పారితోషకాలు వచ్చే విధంగా చూడాలని కోరారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఆశా వర్కర్లని రాష్ట్రవ్యాప్తంగా ఐక్యం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ మధిర డివిజన్ కార్యదర్శి రామన సరోజిని, ఆశ వర్కర్ యూనియన్ నాయకు రాలు మరీదు లీలా కుమారి, గద్దె తులసి, గంగుల విజయలక్ష్మి ,కొంగర వెంకటరమణ ,కుక్కల నారాయణమ్మ ,విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.




## శాంతినగర్‌కు ఆదర్శ సేవా దీపం

- అవసరంలో ఉన్నవారికి అండగా కొత్తపల్లి వెంకటేశ్వర్లు





**కల్లూరు, మే 05: ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ పరిధిలో శాంతినగర్ ప్రాంతంలో సేవా భావానికి ప్రతీకగా నిలిచిన మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు మరోసారి తన దాతృత్వము చాటుకున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొలేటి వెంకట కృష్ణ పరిస్థితి తెలుసుకొని, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం ఉన్నప్పటికీ ప్రయాణ ఖర్చులు లేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసింది. ఈ క్లిష్ట సమయంలో వెంటనే స్పందించిన వెంకటేశ్వర్లు రూ.5 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించి తన సహృదయతను ప్రదర్శించారు.ప్రజల కష్టాల్లో ముందుండే వ్యక్తిగా పేరొందిన ఆయన, ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు నేనున్నాను అంటూ అండగా నిలబడటం తన స్వభావంగా మార్చుకున్నారు. ఆర్థికంగా పెద్ద స్థాయిలో లేకపోయినా, తనకు ఉన్న దానిలోనే ఇతరులకు సహాయం చేయాలనే మహత్తర గుణం ఆయనను ప్రత్యేక వ్యక్తిగా నిలబెడుతోంది. గత 15 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ వార్డు సభ్యుడిగా సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందారు. ప్రజా సేవను ధర్మంగా భావించే వెంకటేశ్వర్లు, రాజకీయాలకు అతీతంగా మానవత్వాన్ని ప్రాముఖ్యం గా తీసుకుంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అవసరమైన సమయంలో సహాయం చేయడం ద్వారా ఎన్నో కుటుంబాలకు ఆశాకిరణంగా నిలిచారు. శాంతి నగర్ ప్రజలు ఆయన సేవా స్ఫూర్తిని ప్రశంసిస్తూ, ఇలాంటి నాయకులు సమాజానికి ఎంతో అవసరమని అభిప్రాయపడుతున్నారు.కొత్తపల్లి వెంకటేశ్వర్లు చూపుతున్న సేవా మార్గం యువతకు ప్రేరణగా నిలవాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులు అరెస్ట్

- అదుపులోకి తీసుకున్న వియం బంజర్ పోలీసులు
- వివరాలు వెల్లడించిన కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఐపిఎస్



**సత్తుపల్లి మే05(ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని కొందరు వ్యక్తులు ఆసరాగా తీసుకొని అక్రమంగా తెలంగాణ రాష్ట్రానికి ఇసుక తరలించి అధిక ధరలకు విక్రయిస్తూ, ధనార్జనే లక్ష్యంగా వ్యవస్థీకృత నేరాలకుపాల్పడుతూ తెలంగాణరాష్ట్రప్రభుత్వఆదాయానికి భారీగా గండి కొడుతున్న ముగ్గురు నిందుతులను అదుపులోకి తీసుకోని రిమాండ్ కు తరలించినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఐపిఎస్ తెలిపారు. గత నెల 25వ తేదీన వియం బంజర్ ఎస్సై వెంకటేష్ తన సిబ్బంది కలిసి వి.యేం బంజర్ రింగ్ సెంటర్ నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఆంధ్రప్రదేశ్ యన్టీఆర్ జిల్లా తిరువూరు వైపు నుండి వస్తున్న ఒక టిప్పర్ లారీ నెంబర్ ఎపి 39 డబ్ల్యూబి0396 ను గమనించి, తనఖీ చేసి ఇసుకలోడును గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమో దు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా మూలాలపై దృష్టి పెట్టి పరారీలో వున్న అసలైన నిందుతులను మంగళవారంపట్టుకొని రి మాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఇదే లారీపై నిందితులపై గతంలో వి. యం బంజర్ పోలీస్ స్టేషన్లో 203/ 2025 యు-ఎస్ 318(4) బిఎన్ఎస్ కేసు నమోదు అయినట్లు తెలిపారు. నిందుతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూ రు జిల్లాకు చెందిన పసుపులేటి పవన్ కుమార్ 27 సం.లు, (టిప్పర్ డ్రైవర్) వెల్లంకి త్రినాథ రామకృష్ణ 50సం. లు,(టిప్పర్ ఓనర్), అబ్బూరి రఘు 33 సం.లు, (మధ్యవర్తి) ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వివరించారు. కల్లూరు డివిజన్లో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ఎలాంటి అక్రమర వాణాకిఆస్కారం లేదని పోలీస్ తనిఖీలు ముమ్మరం చేస్తామన్నారు. అక్ర మ ధనార్జనే లక్ష్యంగా ఇలాంటి వ్యవస్థీకృత నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, సస్పెక్ షీట్ ఓపెన్ చేస్తామని ఏసీపీ అన్నారు.

## సొసైటీ చైర్మన్ గా దుగ్గినేని బాధ్యతలు స్వీకరణ



**కారేపల్లి, మే 5, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రంలోని సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) చైర్మన్ గా దుగ్గినేని శ్రీనివాసరావు మంగళవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. హైకోర్టు తీర్పు మేరకు జిల్లా సొసైటీ పర్సనల్ ఇన్చార్జి మేరీ కుమారి చేతుల మీదుగా సొసైటీ కార్యాలయంలో మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. సొసైటీ ద్వారా ఏర్పాటుచేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తామన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. రైతులకు సకాలంలో యూరియా,ఎరువులు, విత్తనాలను అందజేస్తూ సొసైటీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,సీఎం రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మళ్ళీ బాధ్యతలు స్వీకరించిన సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావుకు పలువురు పుష్ప గుచ్చాలు అందజేసి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో బొల్లు హనుమంతరావు, డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, సొసైటీ సిబ్బంది డి.కృష్ణ, సాంబశివరావు, పాషతదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి చక్ర అవార్డులలో సత్తుపల్లి డిపో ఉద్యోగుల ప్రతిభ



**సత్తుపల్లి మే05(ప్రజా జ్యోతి)** ఖమ్మం రీజన పరిధిలో ఈరోజు భద్రాచలంలో రీజినల్ మేనేజర్ ఏ సరిరాం సమక్షంలో ప్రగతిచక్ర అవార్డులలో సత్తుపల్లి డిపో ఉద్యోగులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినారు. ప్రగతి చక్రవార్డుల ప్రధానోత్సవం లో సత్తుపల్లి డిపో ఉద్యోగులు ఎక్కువమంది అవార్డులు తీసుకోవడం జరిగిందని, డ్రైవర్ కేటగిరీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన హైర్ బస్ డ్రైవర్లు ఎంఎస్ రావు, జీవి ప్రసాద్, పీవీబిరావు వీరితోపాటు కండక్టర్లు మారేశ్వరరావు, యాదగిరి, గ్యారేజ్ విభాగం నుండి సాయి శ్రీనివాస్, మెకానిక్ మాధవరావు, వెల్డర్ ధనుంజయ్, తదితరులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రగతి చక్ర అవార్డులను అందుకున్నారు. వీరిని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం ప్రత్యేకంగా అభినందించి దుశ్యాలువాతో, ఘనంగా సన్మానించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా ఉద్యోగులు కూడా ఉత్తమ ఉద్యోగులుగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఉత్తమ బస్టాండ్ గా సత్తుపల్లి డిపోను ఎంపీక చేయడం తో చేసిన మేనేజర్ జాలాది ఆనందం ను ప్రత్యేకంగా అభినందించారు. సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ప్రగతి చక్ర అవార్డులు స్వీకరించిన ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు.

## అక్రెడిటేషన్ కమిటీ నిర్ణయాలను నిలిపివేయండి

- హైకోర్టులో టీడబ్ల్యూజేఎఫ్ పిటిషన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మీడియా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాష్ట్ర, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ లు చేసిన, చేయబోయే నిర్ణయాలను నిలిపివేయాలంటూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తెలంగాణ హైకోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్ర మీడియా అక్రెడిటేషన్ కమిటీ(ఎస్ ఎంఏసీ),జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ(డీఎంఏసీ)లలో తమ టీడబ్ల్యూజేఎఫ్ సభ్యులకు అవకాశం కల్పించకుండా నిబంధనలకు విరుద్ధంగా కమిటీల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసి అక్రెడిటేషన్ కార్డులపై నిర్ణయాలు చేస్తున్నారని ఆయన పిటిషన్ లో పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 ప్రకారం కమిటీలో నాలుగు జర్నలిస్టు యూనియన్ లు సంఘాల ప్రతినిధులు ఉండాలని, కానీ కేవలం మూడు యూనియన్ ల సంఘాల ప్రతినిధులను మాత్రమే చేర్చి తమ యూనియన్ ప్రతినిధులను తీసుకోకుండా పెండింగ్ పెట్టి ముందుకు వెళుతున్నారని తెలిపారు. ఈ పిటిషన్ లో ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్,మీడియా అకాడమీ ఛైర్మెన్ లతో పాటు 33 జిల్లాల ప్రజా సంబంధాల అధికారులు(డీపీఆర్వో)లను ప్రతివాదులుగా చేర్చారు. అక్రెడిటేషన్ కమిటీల జీవో 229 రద్దు చేయాలని హైకోర్టులో పిటీషన్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మీడియా అక్రెడిటేషన్ల జీవో 252 కి అనుబంధంగా రాష్ట్ర, జిల్లా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో ఆర్టీ 229 ను నిబంధనలకు విరుద్ధంగా అమలు చేసినందున ఈ జీవోను రద్దు చేయాలంటూ హైకోర్టు లో మంగళవారం పిటిషన్ దాఖలైంది. టీడబ్ల్యూజేఎఫ్ సభ్యుడు,ఏవీఎన్ టీవీ కరస్పాండెంట్ నంబి పర్వతాలు అనే జర్నలిస్టు జీవో 229 అమలు తీరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో కేసు ఫైల్ చేశారు. అక్రెడిటేషన్ కమిటీలలో నాలుగు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఉండాలని జీవో 252లో పేర్కొనగా, జీవో ఆర్టీ 229 ద్వారా కేవలం మూడు సంఘాల ప్రతినిధులను మాత్రమే తీసుకున్నారని, టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ప్రతినిధులను కమిటీల్లోకి తీసుకోకుండా కమిటీ నిర్ణయాలు చేయడం జీవో 252 కు విరుద్ధమని, అందుకని ఈ జీవో ఆర్టీ 229ను సస్పెండ్ చేయాలని హైకోర్టును కోరారు. ఈ పిటీషన్ లో కూడా ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్ ను, మీడియా అకాడమీ ఛైర్మన్,అన్ని జిల్లాల డీపీఆర్వోలను ప్రతివాదులుగా చేర్చారు.

## 9 నెలల జీతాల కోసం దీక్ష చేస్తున్న మున్సిపల్ కార్మికులకు

- బీఆర్ఎస్ కౌన్సిలర్లు, మండల నాయకుల సంఘీభావం




**కల్లూరు, మే 5: ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీలో 9 నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతూ దీక్ష చేపట్టిన పారిశుద్ధ్య, అవుట్ సోర్సింగ్ కార్మికులకు బీఆర్ఎస్ కౌన్సిలర్లు లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ మండల నాయకులు సోమవారం సంఘీభావం తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన శిబిరం వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ, 9 నెలలుగా జీతాలు ఇవ్వకుండా కార్మికుల కుటుంబాలను రోడ్డున పడేశారు. వెంటనే బకాయి జీతాలను చెల్లించి న్యాయం చేయాలి. కార్మికుల పక్షాన మేము అండగా ఉంటాం అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ పాలకవర్గం, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని మండల నాయకులు ఆరోపించారు. కార్మికులు మాట్లాడుతూ, జీతాలు లేక ఇంట్లో పస్తులు ఉంటున్నాం. పిల్లల ఫీజులు కట్టలేకపోతున్నాం. మా కష్టాన్ని గుర్తించి వెంటనే జీతాలు ఇప్పించాలి అని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు దీక్ష విరమించేది లేదని వారు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు కార్మికులకు మద్దతుగా నినాదాలు చేసి, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మేకల కృష్ణ, కౌన్సిలర్లు కనపర్తి శ్యామల రాజకుమార్, దార్ల నరసింహారావు, ఇస్మాయిల్, రేష్మ, నాయకులు రావూఫ్, కమ్లి, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## తమిళనాడు సీఎం గా దళపతి విజయ్

- వేంసూరు లో సంబరాలు చేసిన విజయ్ అభిమానులు

**వేంసూరు మే 5 ప్రజా జ్యోతి** తమిళనాడు ఎన్నికల్లో విజయభేరి మోగించిన దళపతి విజయ్. బలమైన పార్టీలను ఓడించి ఘన విజయాన్ని సాధించిన విజయకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తమిళనాడు అంత విజయ్ పేరు మారుమొగుతుంది సీఎం సీఎం అని నినాదాలు జోరందుకున్నాయి విజయ్ సాధించిన విజయం తమిళనాడు నుండి తెలంగాణ వరకు చేరింది తమిళనాడు కర్ణాటక తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖ నటుడు దళపతి కి చాలామంది అభిమానులు ఉన్నారు తమ అభిమాని నటుడు విజయం సాధించిన ఉత్సాహంతో ఈరోజు విజయ అభిమానులంతా రోడ్డు మీద సంబరాలు చేశారు మరి ముఖ్యంగా మండలంలో అన్ని గ్రామాల్లో విజయ అభిమానులు బైక్ ర్యాలీ నిర్వహించారు ఆనందోస్తాలతో రోడ్ల మీదకు వచ్చి సంబరాలు చేశారు ఈల గుర్తుతో వాళ్లు గోల గోల చేశారు కందుకూరు



వేంసూర్ భరణిపాడు మర్లపాడు వెంకటాపురం పలు గ్రామాల్లో యువత అంతా తమ అభిమాన నటుడు సాధించిన విజయానికి గుర్తుగా సంబరాలు చేశారు కొంతమంది భారీ కేక్ తెచ్చి కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు మొత్తానికి మండలం కూడా తమ విజయ్ సీఎం కాబోతున్న సంబరాలు మునిగి తేలారు.